ప్రజాశక్తి

ఆదివారం 15 డిసెంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం

తోటపల్లిగూడూరు :నెల్లూరులో జరగనున్న 27వ సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయా లని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూ లం రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని నరుకూరు సెంటర్లోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయం వ ద్ద శనివారం మహాసభల కరపత్రం ఆవిష్కరణ శనివారం జరిగింది. మూలం రమేష్, కా ర్యదర్శి వర్గసభ్యులు మంగళం పు ల్లయ్య పాల్గొన్నారు. వారు ట్లాడుతూ అక్షరాస్యత, సారా వ్యతి రేక ఉద్యమం, కార్మిక, వ్యవసాయ రైతాంగ పోరాట పురిటిగడ్డ నెల్లూరులో 47 ఏళ్ల తర్వాత సిపిఎంరాష్ట్ర మహా స భలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ పాపిరెడ్డిపాలెం భూ పోరాట భూముల్లో నిరు పేదలకు ఇళ్ల స్థలా లు సాధించేంతవరకు సిపిఎం ఐక్యంగా పోరాడుతుం దన్నారు. మండల కమిటీ సభ్యులు మారుబో యిన రాజా, మోచర్ల రాధయ్య, ఎం. వెంకట శేషయ్య, ఉండ్రాళ్ళ శీన య్య ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సాగునీటి ఎన్నికలు ప్రశాంతం..!

నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా, ఏక గ్రీవంగా జరిగాయి. ఇరిగేషన్ అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు. అధికార టిడిపి హవా కొనసాగింది. వైసిపి అధిష్టానం ఈ ఎన్నికల్లో పాల్గొనవద్దని చెప్పినా అక్కడక్కడా ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనేందుకు ప్రయాత్నాలు చేశారు. దాదాపు అన్ని స్థానాల్లో టిడిపి మద్దతు దారులే ఎన్నికయ్యారు. బుచ్చిరెడ్డిపాలెంలోని దామరమడుగులో సిపిఎం బలపరిచిన అభ్యర్థులు ఆరుగురు ఎన్నికయ్యారు. కావలి నియోజకవర్గంలోని 587 టిసిలకు టిడిపి మద్దతు దారులు గెలుచుకున్నారు. నెల్లూరు రూరల్లో 18 టిసిలకు టిడిపి వారే గెలుచుకున్నారు. జిల్లా వ్యాపితంగా టిడిపి మద్దతు దారులు హవా కనపరిచారు. 13 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 490 వాటర్ యూజర్స్ కమిటీలు, 3698 టిసిలకు ఎన్నికలు జరిగాయి. దాదాపు ఏకగ్రీవమైనట్లు తెలిసింది. ఇరిగేషన్ అధికారులు పూర్తి వివరాలు స్వీకరిస్తున్నారు.

- అధికారపార్టీ హవా
- దామరమడుగులో సిపిఎం
- అక్కడక్కడా చిన్న చిన్న ఘటనలు



తోటపల్లిగూడూరు మండలంలో ఎన్నికైన వారు డిక్లరేషన్ పత్రాలు అందుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిశాయి. శనివారం జిల్లా వ్యాపితంగా ఇరిగేషన్ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలోని ఆరు ప్రాజెక్టుల పరిధిలోని కమిటీలకు, 13 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 490 వాటర్ యూజర్స్ కమిటీలకు, 3698 టెడిటోరియల్ కాన్సిట్యూయన్సీ (టిసి)లకు ఎన్నికలు జరిగాయి. ఈనెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. శనివారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా ఎన్నికలు జరిగాయి. అధికారపార్టీ ఎంఎల్ఎలు పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించారు. నూతన ప్రభుత్వంలో తొలిసారి ఎన్నికలు కావడంతో అందరు నేతలు సమిష్టిగా పనిచేశారు. వైసిపి ఈ ఎన్నికల్లో పాల్గొనవద్దని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీంతో అక్కడక్కడా మినహా ఎక్కడా వైసిపి నేతలు కనిపించలేదు. వెంకటాచలం మండలం, కందలపాడు వద్ద వైసిపి, టిడిపి నేతల మధ్య వివాదం జరిగింది. వైసిపి నేతలకు ఓటింగ్ కోసం వెళ్లినా అక్కడ టిడిపి నేతలు అడ్డుకోవడంతో కొద్ది సేపు ఉద్రికత్త నెలకొంది. కావలి నియోకవర్గంలో 587 టిసిలను టిడిపి మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రైతుల రుణం తీర్చుకుంటామని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్లోని 18 టిసిలకు టిడిపి మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వ్యాపితంగా అనికేపల్లి నీటి సంఘం అధ్యక్షులుగా పులి హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా బైనమూడి సుధాకర్ ఎన్నికయ్యారు. అంబాపురం అధ్యక్షులుగా మస్తానయ్య, ఉపాధ్యక్షులుగా అమరావతి, ముద్దమూడి సంఘం అధ్యక్షులుగా వి. నిన్న మస్తానయ్య, ఉపాధ్యక్షులుగా ఎన్. రమేష్ ఎన్నికయ్యారు. క్షేత్ర స్థాయిలో పంటకాలువలు, చెరువులు, నీటి సరఫరా పర్యవేక్షణ, ఆయకట్టు సమస్యల పరిష్కారం కోసం సాగునీటి సంఘాలు ఎన్నికలునిర్వహించారు. గతంలో టిడిపి ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. గ్రామ, మండల స్థాయిలో వ్యవసాయ రంగానికి చెందిన సమస్యలను సంఘాల పర్యవేక్షణలో పరిష్కరించేవారు. సాగునీటి సమస్యలను అధికారులు, ప్రభుత్వాల దృష్టికి సంఘ నేతలు తీసుకెళ్లేవారు. కాలువల్లో పూడిక తీతలు, గుర్రపుడెక్క తొలగించడం, ప్రజలకు సాగునీరు అందివ్వడానికి అధికారులతో కలిసి సంఘాలు పర్యవేక్షణలో జరిగాయి. ఏకగ్రీవాలు, చేతులెత్తే పద్ధతి, స్లిప్పుల ద్వార రహస్య ఓటింగ్ ఇలా మూడు విధాలుగా ఎన్నికలు జరిగాయి. జిల్లా వ్యాపితంగా మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారు. శనివారం జరిగిన ఎన్నికలను పక్కాగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తొలి ఎన్నికలు కావడంతో అధికార టిడిపి మొత్తం స్థానాలను తమ ఖాతాల్లో వేసుకోడానికి పక్కా వ్యూహ రచన చేసింది. భారీగా . పోలీసులు బందోబస్తు ఏర్పాట్లుచేశారు. ప్రభుత్వం జిల్లాలోని అన్ని వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్య పదవులను దక్కించుకోడానికి అధికార టిడిపి నేతలు పావులు కదిపారు. . ఇప్పటికే రైతుల నాయకులతో ఆయా నియోకవర్గాల ఎంఎల్ఎలు చర్చించి ఎవరిని అభ్యర్థిగా పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు. . సాగునీటి సంఘాల ఎన్నికల్లో అధికారపార్టీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. .

దామరమడుగులో సిపిఎం అభ్యర్థులు

దామరమడుగు సాగునీటి సంఘం ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థుల చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. చైర్మన్గా బొబ్బా వెంకురెడ్డి, టిసి సభ్యులుగా సి. వెంకటరత్నయ్య, కె. చెన్నయ్య, ఎ. కృష్ణయ్య, జి. సుబ్రమణ్యం, సి. వీర రాఘయ్య ఎన్నికయ్యారు. మరో 8 మంది టిటిపి మద్దతు దారులు ఎన్నికయ్యారు. అధికారులు ఎన్నికలకు సంబందించిన ఫలితాలు స్వీకరించే పనిలో ఉన్నారు. ఇరిగేషన్ ఎస్ఇ దేశ్నాయక్ పర్యవేక్షించారు.

కలెక్టర్తో టిడ్కో చైర్మన్ భేటి

ప్రజాశక్తి -నెల్లూరు :ఎపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్కుమార్ కలెక్టర్ ఓ ఆనంద్తో పూర్తయిన టిడ్కో ఇళ్లలో నివాసయోగ్యమైన వసతులు కల్పించి లబ్ధిదారులు తమ నివాసాలకు రప్పించే ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ను సన్మానించారు. నూనె మల్లికార్జున యాదవ్, కిషోర్ గునుకుల, జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ జమీర్, రిషికేష్ యాదవ్,శరత్,ప్రశాంత్ గౌడ్ ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్లోని అందరూ ఇంజినీర్లు, అకౌంట్స్ , ఓ అండ్ ఎం సిబ్బందితో శ్రీ కట్టా వెంకటేశ్వర్లు ఒంగోలు సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై శనివారం అవగాహన కల్పించారు. పి.ఎం సూర్య ఘర్ కింద అప్లికేషన్ రిజిస్ట్రేషన్ గురించి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఇవ్వడం తదితర అంశాలపై అవగామన కల్పించారు. ఇంజనీర్లు, అకౌంట్స్, ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ల తొలగింపు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు :వైద్య ఆరోగ్య శాఖలో దాదాపు 20 ఏళ్లగా సేవలందించిన హెల్త్ అసిస్టెంట్లను తొలగించడం దారుణమని ఎపి హంస జిల్లా కమిటీ పేర్కొంది శనివారం నగరంలోని వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడారు. హెల్త్ అసిస్టెంట్లను ఆకస్మికంగా విధుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తో హెల్త్ అసిస్టెంట్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారన్నారు. ప్రభుత్వం యధావిధిగా హెల్త్ అసిస్టెంట్స్ ను కొనసాగించాలని సిఎం నారా చంద్రబాబు నాయుడుకు ఎపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్ జిల్లా ట్రెజరర్ మజురుల్లా విజ్ఞప్తి చేశారు.

రైతు వినోద్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి - రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్

వినోద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :కోల్పోయిన భూములకు నష్టపరిహారం చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గుడ్లూరు మండలం, చేవూరులో నక్కల వినోద్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎపి రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం చేవూరు వెళ్లి వినోద్ కుటుంబాన్ని పరామర్శించారు. వినోద్ భార్య మౌనికు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాల ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి మూలే వెంగయ్య, చంద్ర రాజగోపాల్, బోగోలుమాజీ మండల అధ్యక్షుడు పి శ్రీరాములు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య మాట్లాడుతూ వినోద్ హత్య ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనన్నారు. 2. 23 ఎకరాలకు నష్టపరిహారం కోసం ఆ రైతు తిరిగి తిరిగి అలిసిపోయరన్నారు. అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆ రైతు మరణం జరిగిందన్నారు. వినోద్ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఉచిత విద్యనందించాలని డిమాండ్చేశారు. రైతు ఆత్మహత్యకు కారకులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి పద్మావతిని సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్లూరి మాల్యాద్రి, జిల్లా కమిటీ సభ్యుడు ఎం రాధాకష్ణ, సిపిఎం గుడ్లూరు శాఖ కార్యదర్శి, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, ఇరువురి బ్రహ్మయ్య, సిఐటియు నాయకులు మధు కమలాకర్, సైమాన్, రైతులు నూతలపాటి కొండప నాయుడు, ఉపేంద్ర, గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు, భాస్కర్ చక్రి ఉన్నారు.

కావలి :చేవూరు రైతు నక్కా వినోద్ కుమార్ మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారమివ్వాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీసభ్యులు తాళ్లూరుమాల్యాద్రి, కావలి మండల అధ్యక్ష, కార్య దర్శులు పి. సీతారామయ్య, మారుపూడి రాధాకష్ణయ్యలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడారు.

'మెడికవర్' ఫ్యామిలీ కార్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :సామాన్యులకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఆలోచన చేయడం అభినందనీయమని ఎస్పి కృష్ణకాంత్ పేర్కొన్నారు. నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కేవలం రూ. 500 ఫీజుతో ఫ్యామిలీ హెల్త్ కార్డును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ నూతన ఫ్యామిలీ కార్డును ఎస్పి కష్ణకాంత్ శనివారం ఆవిష్కరించారు. తొలి కార్డును హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్ ఎస్పి కష్ణకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఫ్యామిలీ కార్డు పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రూ. 500 చెల్లించి మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును పొందొచ్చన్నారు.అన్నింటిపై రాయితీలు ఉంటా యన్నారు.సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. పిఆర్వో చందు వర్మ కూడా పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ సుందరీకరణ పనులు పరిశీలన

-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని ముత్తుకూరు జంక్షన్ ఫ్లై ఓవర్ సుందరీకరణ పనుల్లో భాగంగా జరుగుతున్న పెయింటింగ్ చిత్రాలను కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు.అనంతరం స్థానిక బట్వాడి పాలెం కూడలిలోని ప్రజా మరుగుదొడ్లను ఇంతవరకు ప్రారంభించకుండా ప్రజలకు అందుబాటులోకి తీసు కురానందుకు అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

'మాలకొండ'లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనసింహస్వామికి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శనివారం భక్తుల నుండి వివిధ రూపాల్లో రూ. 8,39,050 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కెవి సాగర్ బాబు తెలిపారు.

బ్యాటరీ వాహనానికి మరమ్మతులు

ప్రజాశక్తి -నెల్లూరు :నగరపాలక సంస్థ కార్యాలయంలోని ప్రయాణికుల బ్యాటరీ వాహనం మరమ్మతులు పూర్తి చేసుకుని ప్రజా ప్రయోజనం తిరిగి అందు బాటులోకి వచ్చింది. కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు కార్యాలయం పని వేళల్లో ఉదయం 9 నుంచి 10:30 వరకు సాయంత్రం ఐదు నుంచి 6:30 వరకు కార్యాలయ సిబ్బందికి, ప్రజలకు ప్రధాన గేటు మార్గం నుంచి కార్యాలయం లోపల వరకు తిరిగేలా వాహనాన్ని నడిపించాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో దుప్పి మృతి

ప్రజాశక్తి-కందుకూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పొడల దుప్పికి కందుకూరు మండలం మాచవరం పశువైద్యశాలలో శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. కనిగిరి రోడ్డులోని ముత్తారాశిపాలెం సమీపంలో శనివారం వేకువ జామున రోడ్డు ప్రమాదంలో పొడల దుప్పి మతి చెందిపడి ఉన్నట్లు కావలి అటవీ శాఖ రేంజ్ ఆఫీస్కు ఆ రోడ్డుపై వెళ్లేవారు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఇన్ఛార్జి అటవీశాఖ గార్డు కె సురేష్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనతరం ఆయన పొడల దుప్పిని పశువైద్యశాలకు తరలించారు. మాచవరం మండల పశు వైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు పోస్టుమార్టం నిర్వహించారు. దుప్పికి కుడికాలు మోకాలు పైభాగం వరకు విరిగి ఉందని, పొట్ట లోపల తీవ్రమైన గాయం తగిలి అంతర్గత రక్తస్రావం జరిగినట్లుగా డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు.పోస్టుమార్టం అనంతరం ఆ దుప్పిని అటవీశాఖకు చట్టబద్ధంగా అప్పగించారు. దీనిపై అటవీశాఖ గార్డు కె . సురేష్ మాట్లాడుతూ పొడల దుప్పిని అటవీ శాఖ నియమ నిబంధనల ప్రకారం దహనం చేస్తామన్నారు. ప్రమాదానికి కారణాలు తెలియలేదన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణ వెనుక భాగంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి శనివారం ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ రూ 1,11,116 కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎంఎల్సికి అభినందనలు తెలిపారు. గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహ, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి,ఎం నర్సింగరావు ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

వివాహ ఇంట 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు :వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణములోని వెంగమాంబ ఫంక్షన్ హాలులో జరిగిన దాసరి శ్రీనివాసులు కుమారుడు వివాహానికి హాజరై వధూ వరులను ఆశీర్వదిం చారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న బుర్రా

కందుకూరు పట్టణం 25 వార్డులో పొడపాటి నాగేశ్వరరావు కుమారుడు శివకుమార్ వివాహం సందర్భంగా వారి ఇంటి వద్ద జరిగిన వివాహ కార్యక్రమానికి శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు చల్లా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గుడ్లూరు : మండలం వైస్ ఎంపిపి మేనల్లుడు పోలుబోయిన వారి వివాహ కార్యక్రమానికి బుర్రా మధుసూదన్ యాదవ్హాజరయ్యారు. గుడ్లూరులో సోషల్ మీడియా కార్యకర్త మన్విత్రెడ్డి కుటుంబానికి సిఎం జగన్మోహన్ రెడ్డి కల్పించిన ఆర్థిక సాయాన్ని అందించారు. మండలంలోని పొట్లూరు వైసిపి కార్యకర్త చలంచర్ల శ్రీనివాసులు అనారోగ్యంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ను పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు

ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని, ప్రిపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మూలం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం విద్యుత్ బిల్లుల్లో ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపడాన్ని నిరసిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులోని మిలీనియం విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట, కిసాన్ నగర్ ప్రాంతంలోని విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట ప్రజలు కరెంట్ బిల్లులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. తొలుత మినీ బైపాస్ రోడ్ లోని పిటిజే పెట్రోల్ బంక్ వద్ద నుంచి మిలీనియం సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో బాదుడే బాదుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అదే బాటదలో రూ. 18 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీను ప్రజలపై మోపి వీరబాధుడు బాదుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని అదానీకి కట్టబెడు తున్నారన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం, నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అదానీతో కుమ్మక్కయ్యాయన్నారు. ప్రభుత్వ దుర్మార్గ పుచర్యలను ప్రజలు అడ్డుకోవాలన్నారు. అనంతరం డిసెంబర్ మాసంలో వచ్చిన అధిక కరెంట్ బిల్లులను సిపిఎం కార్యకర్తలు దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వర రావు పి. సూర్యనారాయణ, ఖాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, అల్లంపాటి శ్రీనివాసులు, కె.వి.రమణారెడ్డి, ఎన్.వి సుబ్బమ్మ, షేక్ ఫయాజ్, ఆవుల పెంచలయ్య పాల్గొన్నారు.

కిసాన్నగర్ విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట నిరసన

కరెంటు బిల్లుల్లో ట్రూ అప్ ఛార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపడాన్ని నిరసిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కిసాన్నగర్ ప్రాంతంలోని విద్యుత్తు సబ్స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. నగరంలోని నాలుగో డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్ సెంటర్ నుండి సిపిఎం కార్యకర్తలు నాయకులు సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిసాన్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. డిసెంబర్ మాసంలో వచ్చిన అధిక బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, నగర కమిటీ సభ్యులు ఎం.చిరంజీవి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ,కె.ఏమేలు, కే చెంగయ్య, పి వేణు శాఖా కార్యదర్శులు షేక్. రవుఫ్, ఎస్ అంకయ్య, ఎం.అశోక్, స్థానిక నాయకులు రాంబాబు,నాగయ్య,రవుఫ్, తిరుపాలు, నాగరాజు, అహ్మద్ బాషా ఉన్నారు.

కిసాన్ నగర్లో..

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. శనివారం కార్యాలయం ప్రాంగణంలోని ఫౌంటెన్, క్యాంటీన్, పార్కింగ్ ప్రదేశం తదితరాలను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో నిరుపయోగంగా పడి ఉన్న ప్రయాణికుల బగ్గీ వాహనాన్ని రిపేర్లు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలోని ట్రాన్స్ఫార్మర్ ప్రదేశం, జనరేటర్ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రం చేసి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలన్నారు.ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ.లు శేషగిరిరావు, రంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల తరలింపు

నెల్లూరు :ప్రధాన రహదారులపై అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, ప్రతి రాత్రి స్పెషల్ నైట్ డ్రైవ్ లను నిర్వహించి రోడ్లపై సంచరించే అన్ని పశువులను తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నెక్లెస్ రోడ్డు, మద్రాస్ బస్టాండు, ట్రంకు రోడ్డు ప్రాంతాలలో రాత్రిపూట సంచరిస్తున్న నాలుగు పశువులను శనివారం వేకువ జామున పట్టుకొని కల్లూరుపల్లి గోశాలకు తరలించారు.

'ప్రకాశం' విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు పొందేందుకు అర్హత సాధించారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రకాశం జిల్లాలోని పలు కాలేజీల నుంచి విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరయ్యారు. డిగ్రీ విద్యార్థులు కూడా పలువురు హాజరయ్యారు. ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచి లో టెక్ సపోర్ట్ ఇంజనీర్లు హోదాలో పనిచేయాల్సి ఉంటుందన్నారు.. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్, డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు, అకడమీక్ ఇన్ చార్జ్ ఎస్.ఎస్.మీరావలి, ఎ.పీ.వో సాహిత్య, సుమలతలు పర్యవేక్షించారు. రిజిస్ట్రేషన్ డెస్క్ ఇన్ చార్జిలుగా ఎస్.మాధవరావు,కే.కోటయ్య డాక్టర్ షరీఫ్,ఎస్.మాధవరావు,బాల బ్రహ్మచారి జి.ప్రసాద్ వ్యవహరించారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.



నేడు 'అమరజీవి' ఆత్మార్పణ దినోత్సవం

నెల్లూరు :అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించు కుంటూ నేడు ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవం గా నిర్వహించేందుకు జిల్లా యంత్రా ంగం ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆదివారం ఉదయం నగరంలోని ఆత్మకూరు బస్టాండు కూడలి వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా అధికారులు, పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పిస్తారన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని నలదలపూరులో శనివారం కోదండరామస్వామి దేవాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు వైసిపి ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఏ ఎస్ ఎం సి మాజీ చైర్మన్ తోకల కొండయ్య రాష్ట్ర మాజీ బలిజ కార్పొరేషన్ ప్రతినిధి పాశం కొండయ్య ఉన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో

కూటమి మద్దతుదారుల హవా

అన్ని స్థానాలు ఏకగ్రీవం

కందుకూరు మండలంలో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ రైతులు, ప్రజలు తనపై, కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. నియోజ కవర్గంలో జరిగిన 45 సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కందుకూరు నియోజ కవర్గం లో మైనర్ చెరువులు 35, మీడియం 6 చెరువుల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయన్నారు. టిడిపి, బిజెపి, జనసేన ఆధ్వర్యంలో అన్నింటిని కైవసం చేసుక్నునట్లు తెలిపారు. చెరువులను అభివద్ధి చేసుకుంటూ చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు నీరందించేందుకు కషి చేస్తానని తెలిపారు. ఎన్నికైన వారు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు.

సాగునీటి సంఘం అధ్యక్షులుగా 'తల్లపనేని' ఎన్నిక

మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన తల్లపనేని రవీంద్రబాబు మాచవరం-3 సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఆనందపురం గ్రామం నుంచి రవీంద్రబాబు అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయగా పోటీ ఎవరు నామినేషన్ వేయకపోవడంతో ఎన్నికల అధికారి ప్రసాద్ రెడ్డి రవీంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు..త్వరలో జరగనున్న వి ఆర్ కోట ఆనకట్ట వ్యవస్థ చైర్మన్ ఎన్నికల్లో తలపనేని రవీంద్ర బాబుకి ఆ పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయి. రవీంద్రబాబు చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును రవీంద్రబా బు తో పాటు ఆయన మద్దతు దారులు వి ఆర్ కోట సప్లై ఛానల్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని కోరారు.



రవీంద్రబాబుకు డిక్లరేషన్ ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలో ఉన్న సాగునీటి చెరువులకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం ఆయా గ్రామాల్లో ఉన్న సాగునీటి చెరువుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండలంలో ఉన్న అన్ని సాగునీటి సంఘాలకు టిడిపి కూటమి మద్దతుదారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లింగసముద్రం సాగునీటి సంఘం అధ్యక్షులుగా పొలిమేర నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దేవకి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వ్యవసాయ అధికారి కల్పనా వ్యవహరించారు. పెద్దపవని సాగునీటి సంఘం అధ్యక్షులుగా మలిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గిన్నె చిన్నమాల్యాద్రిలను, విశ్వనాధపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా బత్తిన మాధవరావు, ఉపాధ్యక్షులుగా కుంభగిరి పెద్ద శ్రీను లను ఎలాంటి పోటీ లేకుండా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా పనిచేసిన విద్యాశాఖ అధికారి శివకుమార్ తెలిపారు. మొగిలిచర్ల సాగునీటి సంఘం అధ్యక్షులుగా బాసం మాలకొండయ్య, ఉపాధ్యక్షులుగా చాగం చెంచి రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్నపవని సాగునీటి సంఘం అధ్యక్షులుగా పతకమూరి రమేష్ ఉపాధ్యక్షులుగా దామా బాలకోటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లింగసముద్రం మండలంలో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని చుండి, అంకబోపాలపురం, పోకూరు, బడేవారిపాలెం నలదలపారు శాఖవరం గ్రామాల్లోని సాగు నీటి సంఘాలు మొత్తం ఏకగ్రీవమయ్యాయి. మొత్తం 6 సాగునీటి సంఘాలకు టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చుండి సాగు నీటి సంఘం అధ్యకులుగా పలుపులేటి జయరాం ఉపాధ్యక్షులుగా కామినేని వీరయ్య, అంకభూపాలపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా ప్రగడ మాల్యాది, ఉపాధ్యక్షులుగా బోడ పెద బాలకొండమ్మ, పోకూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా అత్తోటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యకులుగా నల్లమోతు వెంకటేశ్వర్లు, బడేవారిపాలెం:సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఇంటూరి ఆదిశేషయ్య ఉపాధ్యక్షులుగా బత్తిన సురేష్ నందలపూరు సాగునీటి సంఘంఅత్తోటి రంగస్వామి, శాఖవరం సాగునీటి సంఘం అధ్యకులుగా వడ్లమూడి మాల కొండయ్య, ఉపాధ్యక్షులుగా మట్టమనేని వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తోటపల్లిగూడూరు : సాగునీటి సంఘా లకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలను వైసిపి బహిష్కరించడంతో సాగు నీటి సంఘాల స్థానాలన్నీ టిడిపి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు.మండలంలోని వరిగొండ, మాచర్లవారిపాలెం, సౌత్ ఆములూరు, వెంకన్నపాలెం, కోడూరు సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. మొ త్తం ఐదు సాగునీటి సంఘాలకు టిడిపి మద్దతుదారులు ఎన్నికయ్యారు. ఈ మేర కు వరిగొండ సాగు నీటి సంఘానికి బొమ్మి కిరణ్, వెంకన్నపాలెం నీటి సంఘానికి చింతా సీతారామయ్య, సౌత్ ఆములూరు నీటి సంఘానికి గుడ్లూరు గోపాలయ్య నాయుడు, కోడూరు సాగునీటి సంఘానికి రాపర్ల మల్లి ఖార్జున్ చౌదరి (ఈదూరు బాబు నాయుడు), మాచర్లవారి పాలెం నీటి సంఘానికి సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికా రిగా వెంకటేశ్వర రావు వ్యవహారించారు. త్వరలో జరగబోయే జాఫర్ సాహెబ్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్ని కల్లో చైర్మన్గా సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.



దామరమడుగులో ఎన్నికైన నాయకులు

ఏకగ్రీవంగా దామరమడుగు నీటి సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలలో సిపిఎం ప్రతిపాదించిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామర మడుగు గ్రామంలో 12 టీసీలకు గాను శనివారం ఎన్నికలు నిర్వహించగా సిపిఎం ప్రతిపాదించిన బొప్పా వెంకు రెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికగా తెదేపా ప్రతిపాదించిన అభ్యర్థి తమ్మి రెడ్డి వెంకట శేషయ్య ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా చలంచర్ల వెంకటరతయ్య(సిపిఎం),ఆలూరు కృష్ణయ్య(సిపిఎం), జొన్నా సుబ్రహ్మణ్యం (సిపిఎం) చిట్టుమూరు రంగారెడ్డి (తెదేపా) బెల్లంకొండ రామయ్య (తెదేపా) చీమల హరినారాయణ (తెదేపా) పోనక రవికుమార్ రెడ్డి (తెదేపా) పోకల ఆంజనేయులు(తెదేపా) అత్తిపాటి నారాయణ (తెదేపా) కొండా రాజేష్ (తెదేపా) డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెనుబల్లి సాగునీటి సంఘంలో 2 టీసీలలో దామరమడుగుకు చెందిన రైతులు కోడి రెక్కల చెన్నయ్య, సింగిరి వీరరాఘువయ్యలు సిపిఎం బలపరచగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు గండవరపు శ్రీనివాసులు, టౌన్ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు, తెదేపా నాయకులు కావలి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం అధ్యక్షులు గండవరపు ప్రవీణ్, గరికపాటి సురేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

లోక్అదాలత్‌లో 2739 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి: కావలి సబ్ కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయమెగా లోక్ అదాలత్ లో65,48,790 రూపాయల విలువైన 2739 కేసులు పరిష్కార మయ్యాయి. ఈ లోక్ అదాలత్ లోముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లోని కేసులు, ఖర్చుకాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమ న్యాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని కలిసి 22 సివిల్, 698 క్రిమినల్ కేసులు 2000 ఎస్.టి.సి కేసులు, చెక్ బౌన్స్ కేసులు అన్ని కలిపి సుమారు 2739 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. సుమారురూ.22లక్షల రూపాయల నగదును పరిష్కరించారు. బ్యాంకు కేసులు పిఎల్ సి.ద్వారా సుమారురూ.26లక్షల రూపాయలు రికవరీ చేశామని తెలిపారు.కార్య క్రమంలో అడిషనల్ పి.పి.పి.కె. రామకృష్ణ ,ఏ.పి.పి. మృదుల, కావలి న్యాయవాద సంఘ ప్రెసిడెంట్ కె.సురేంద్ర రెడ్డి, వైఎస్ ప్రెసిడెంట్ సి . హెచ్.సునీల్ న్యాయ వాదులు కె.శ్రీనివాసులు రెడ్డి,కక్షిదారులు విరివిగా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

రెడ్‌క్రాస్‌కు రూ.4లక్షల విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రెడ్ క్రాస్ కేన్సర్ ఆస్పత్రికి శనివారం చింత లలితమ్మ జ్ఞాపకార్థం శ్రీమతి దేవల్ల శ్యామల 4 లక్షల రూపాయల చెక్ ను రెడ్ క్రాస్ జిల్లా శాఖ ఛైర్మన్ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డికి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనజింగ్ కమిటీ సభ్యులు, స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎం.వి సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

ప్రజాశక్తి-కోవూరు : పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా అటువంటి కేసులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చేసుకో వాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ లోక్ అదాలత్‌లో పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్లో పరిష్కారం అయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు పెండింగ్ కేసుల పరిషా ్కరానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వథా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్లో సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జె. కాత్యాయని, లోక్ అదాలత్ సభ్యులు సీహెచ్ చంద్రమోహన్, పి. వీరేంద్ర, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ పటిష్ఠం కావాలి

ప్రజాశక్తి-కోవూరు: ఎస్‌సి వర్గీకరణ అమలుకోసం కోవూరులోని ఆర్ అండ్‌బి బంగ్లా ఆవరణంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం సీనియర్ నాయకులు వి.కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, మందా పెంచలయ్య మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వవర్గీకరణ సాధన కొరకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పోరాటానికి నిదర్శనమన్నారు. అటువంటి నాయకుడి నాయకత్వంలో పనిచేయడం తమకెంతో గర్వంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఎంఇఎఫ్ రాష్ట్ర నాయకులు వి. వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతిగృహాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు సాంఘిక సంక్షేమ వసతిగృహాలను అర్బన్ పీహెచ్ సీ వైద్యురాలు డాక్టర్ అస్మా శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహాల్లోని వంటశాలలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట చేసే వారు ఆ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వేడిగా, తాజాగా ఉన్న ఆహారాన్ని మాత్రమే విద్యార్థులకు అందించాలని, నిల్వ ఉన్న ఆహారం పెట్టవద్దన్నారు. స్నానపుగదులు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్ కిటికిలకు మెష్ లు ఏర్పాటు చేస్తే దోమలు రాకుండా ఉంటాయని, ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా ఏఎన్‌ఎం, వైద్యాధికారులు పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైతే వైద్యశిబిరం నిర్వహిస్తా మన్నారు. వైద్యసిబ్బంది ఫోన్ నెంబర్లు వసతిగహ సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ ఎస్ సుధాకర్, హాస్టల్ వార్డెన్ ఏ స్పందన, బి పద్మనాభరెడ్డి, ఏఎన్ఎం సుబహాని, ఆశాలు విజయలక్ష్మి, ధనలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెట్రోల్ బంక్ ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని ఇనమడుగు గ్రామంలో ఉన్న పడుగుపాడు స హకార సొసైటీ స్థలంలో హెచ్పీ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. ఈ మేరకు సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలన చేపట్టారు. ఈ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అన్ని ఉత్తర్వులు రావడం జరిగిందని, త్వరలో భూమి పూజ కార్యక్రమంతో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ పరిధిలోని రైతులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

మూడు చోట్ల ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండల వ్యాప్తంగా 16చెరువులు ఉండగా 96మంది టీసి మెంబర్లకు గాను 83మంది ఎన్నికయ్యారు.13మంది టీసి మెంబర్ల నామినేషన్ ల లోపాలు ఉండడంతో అధికారులు తిరస్కరించారు.పోలిరెడ్డి పల్లిటీసి మెంబర్ నామినేషన్ సరిగా పూరించక పోవడంతో తిరస్కరించారు.పెద్దమాచ నూరు,,పెగళ్లపాడు నాగినేనిగుంట చెరువులసాగునీటి సంఘాల ఎన్నికవాయిదా పడింది.

పలుచోట్ల సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

ఆత్మకూరులోని మహిమలూరులో

కావలిలో

మర్రిపాడులో

దుత్తలూరులో

విడవలూరులో

ఉదయగిరిలో

అనంతసాగరంలో

సంగంలో

ఉలవపాడులో

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ రైతులు, ప్రజలు తనపై, కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు శనివారం ఎమ్మెల్యే ను కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోకలిసి సత్కరించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రతిఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. భారీగా విచ్చేసిన వారితో టిడిపి కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో మేజర్ కాలువలు 8, మైనర్ చెరువులు 58, మీడియం కాలువలు 14 ఉన్నాయని, మొత్తం 588 టీసీలకు గాను 587 టిసిలకు ఎన్నికలు జరగడం జరిగిందని, 587 టిసిలు ఏకగ్రీవం కావడం జరిగిందన్నారు. 587 టీసీలు ఏకగ్రీవం కావడం కావలి నియోజకవర్గ చరిత్రలో చారిత్రాత్మక సంఘటన అని తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీ అధిష్టానం పెద్దల ఆదేశాల మేరకు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడంజరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగాదూసు కుపోతున్న ఈప్రభుత్వం ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా, ఈ కష్టం రాకుండా జాగ్రత్తగా చూసుకుంటానని తెలిపారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని విడవలూరులో దాదాపు పది సంవత్సరాల తర్వాత జరిగిన సాగునీటి సంఘ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేష్ కట్టుదిట్టమైన బందోబస్తు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఉన్న ఎనిమిది ట్యాంకుల సాగునీటి సంఘ ఎన్నికలను టిడిపి సానుభూతిపరులు కైవసం చేసుకున్నారు. ఇందులో విడవలూరు చైర్మన్ గా పాశం శ్రీహరి రెడ్డి ఎన్నికవ్వగా వైస్ చైర్మన్‌గా అడపాల సీతారామరెడ్డి ఎన్నికయ్యారు. ముదివర్తి ట్యాంకుకు చైర్మన్ గానుగ పంట రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ మనం సూర్య ప్రసాదు, ఊటుకూరు ట్యాంకుకు చైర్మన్ అని శెట్టి రామకృష్ణ, వైస్ ఛైర్మన్ గా తాతా శ్రీహరి, వావిళ్ల ట్యాంకు చైర్మన్గా బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా తాతా ప్రభాకర్ ఎన్నికయ్యార్లు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల పరిధిలోని 7 సాగు నీటి సంఘాల ఎన్నిక శనివారం ప్రశాంతంగా జరిగింది. ప్రతిపక్ష పార్టీ పోటీ లేకపోవడంతో 7 సాగునీటి సంఘాలకు అధికార తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. కరేడు - మెట్టా శ్రీనివాసరెడ్డి, రామాయపట్నం - పంతంగి వెంకటేశ్వర్లు, వీరేపల్లి - పొట్లేళ్ల వెంకటకష్ణ, భీమవరం - జాజుల రవి, చాకిచర్ల - ఎందేటి సుశీలమ్మ, చాగొల్లు - తమ్మినేని శ్రీనివాసులు, కృష్ణాపురం - మందాడి శేషయ్య లు అధ్యక్షు లుగా ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరిం చారు. సాగు నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వారు శనివారం కందుకూరు ఎమ్మెల్యే కలవగా వారికి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బా రావు, శివకుమార్ తదితరులు నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులకు వారి పరిధిలో తెలుగుదేశం పార్టీ పురోగతికి కషి చేయాలని సూచించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న సాగునీటి సంఘాల ఎన్నికలు అన్ని మండలాలలో శనివారం ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. ఆత్మకూరు ఇరిగేషన్ డివిజన్ పరిధిలో మొత్తం 9 మండలాలలో 93 సాగునీటి సంఘాలకు ఎన్నికలు ప్రారంభ మయ్యాయి. ఆత్మకూరు మండలంలోని ఎనిమిది సాగునీటి సంఘాలు సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 7 సాగునీటి సంఘాలకు అధ్యక్ష ఉపాధ్యక్షు లను ఎన్నుకున్నారు. బట్టేపాడు సాగునీటి సంఘం ఎన్నికల వాయిదా పడింది. మిగిలిన ఏడు సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికలు ఇరిగేషన్ శాఖ. ఈఈ ఆర్. వెంకటేశ్వర్లు నేతత్వంలో సాగిన ఈ ఎన్నికలు ఆత్మకూరు ఆర్డీవో పావని ఎన్నికల పోలింగ్ బూత్లను పరిశీలించారు . ఆత్మకూరు మేజర్ చెరువు సాగునీటి ఎన్నికల ఏకగ్రీవం గా జరిగింది. తెలుగుదేశం, బిజెపి, జనసేన,పార్టీలు తలా ఒక డైరెక్టర్ పదవిని 1పంచుకున్నారు.. అధ్యక్షులుగా మాదాల 1మస్తాన్ నాయుడు , ఉపాధ్యక్షుడిగా పెంచలరెడ్డి లనుత1 ఎన్నుకోగా , డైరెక్టర్లుగా నరసింహారెడ్డి, లక్ష్మీ శెట్టి సుమలత , చల్లా వెంకటేశ్వర్లు రెడ్డి , చిట్టమూరు వెంక రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సుధా ప్రియ లలితలు వివరించారు.. రూరల్ మండలంలోని వాసిలి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నల్ల బాలు శ్రీహరి బాబు , ఉపాధ్యక్షుడిగా ఎన్ పురుషోత్తం , రామస్వామి పల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా తాడిపర్తి రమణయ్య , ఉపాధ్యక్షుడిగా వై సుందరయ్య , మురగళ్ల సాగునీటి సంఘం అధ్యక్షుడిగా డి. మాధవ నాయుడు, ఉపాధ్యక్షుడిగా పి. వెంగయ్య , గండ్ల వీడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పి వెంకట రమణయ్య , ఉపాధ్యక్షుడిగా పాశం వెంకటరమణయ్య , చెర్లో ఎడవల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా అల్లంపాటి సుబ్బారెడ్డి , ఉపాధ్యక్షుడిగా కేత చిన మస్తాన్ రెడ్డి , మహిమలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా వల్లూరు చంద్రమోహన్ రెడ్డి , ఉపాధ్యక్షుడిగా రంప తోటి పుల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కి ఇతర ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమ ంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి , కేత విజయభాస్కర్ రెడ్డి , టిడిపి నాయకులు మద్ది నేని నారాయణ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని లక్కరాజపల్లి గ్రామంలో శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అధికార పార్టీలో ఇరుగ్రూపుల మధ్య పోటీ జరిగింది. ఈ సాగునీటి సంఘం ఎన్నికల్లో అభ్యర్థి కమ్మ వెంకటరమణయ్య ప్యానల్ ఆరు మంది గెలుపొందారు. ప్రత్యర్థి లు ఎవరు రాకపోవడంతో నాలుగు స్థానాలుకి ఎవరు పోటీ చేయలేదు. లక్కరాజు పల్లె సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సభ్యులు కమ్మ వెంకటరమణయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం సభ్యులను, అధ్యక్ష, ఉపాధ్యక్షులను నెల్లూరు జిల్లా పార్లమెంట్ తెలుగు యువత కార్య నిర్వాహకులు కమ్మ ప్రభాకర్ నాయుడు అభినందించారు. తెదేపా సీనియర్ గ్రామ నాయకులు సాగునీటి సంఘంలో ప్రభాకర్ నాయుడు గడగడ లాడించారు. నీటి సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన కమ్మ వెంకటరమణయ్యను గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, చంద్ర రాజయ్య ఘనంగా సన్మానించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోశనివార ం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో జనసేన పార్టీ హవా కొనసాగింది. మండల కేంద్రమైన అనంతసాగరంలో సాగరం చెరువు ఉపాధ్యక్షులుగా కరివేటి తిరుపతి, నూరుగుండ్ల వాగు ఉపాధ్యక్షులుగా బచ్చల బుజ్జమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. .కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి నరసింహ రాయల్, తెలుగుదేశం నాయకులు తోట పరమేశ్వరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని 11 చెరువులకు గండిపాలెం ప్రాజెక్టు కింద ఆరు డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నీటి సంఘాల అధ్యక్ష ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. లింగాల చెరువు నీటి సంఘ అధ్యక్షునిగా కొండ చిన్న చెంచు రెడ్డి, ఉపాధ్యక్షులుగా ముట్టుకొండు వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తోట శ్రీనివాసులు తెలిపారు. మిగతా ఐదు చెరువులకు ఆరు డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నేటి సంఘ అధ్యక్షులుగా ఏకీగ్రీవంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నికయ్యారు ఎన్నికలు సజావుగా జరగడంపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఎంపికైన నీటి సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలో శనివారం జరిగిన సాగునీటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 11 చెరువులకు గండిపాలెం ప్రాజెక్టు ఎడమ కాలువ 9 డిస్ట్రిబ్యూటర్లకు ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, నాయకులు అభినందనలు తెలిపి సత్కరించారు. నక్కల గడ్డి చైర్మన్ గా వేమూరి మధుసూదన్ రావు, వైస్ చైర్మన్ గా నూతలపాటి వెంగళరావు డిస్ట్రిబ్యూటర్ కి సంబంధించి 5వ నెంబర్ చైర్మన్ పులివర్తి ప్రసాద్, ఎనిమిదవ నెంబర్ కాలువ చైర్మన్ గా మాలెం హజరత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఎస్ఐ రఘునాథ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఎన్నికల కేంద్రాలను పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-కోవూరు సాగునీటి సంఘం మండలంలోని ఇనమడుగు, పాటూరు, కోవూరుకు సం బంధించిన సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో ఎవరూ పోటీలో లేకపోవడంతో ఏకగ్రీవంగా ఈ మూడు నీటి సంఘాలు ఎంపికయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో మూడు నీటి సంఘాలు జరిగే ప్రాంతాల్లో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ ఏర్పాట్లను కోవూత1రు తహశీల్దార్ నిర్మలానందబాబా, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు పోటీలు లేకుండా ఏకగ్రీవంగా జరగడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. గెలుపొందిన సాగునీటి సంఘాల పాలకవర్గాలు కాలువల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు
మండలంలోని బొటికర్లపాడు గ్రామం సాగు నీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నికైన ఉండేల గురవ రెడ్డి వైస్ చైర్మన్ గా కనసాని చినవెంకటస్వామి అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఉండేల గురవ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు మండలంలో టీడీపీ నాయకులు ,అధికారు లకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియ జేశారు.

ప్రజాశక్తి-సంగం: మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు ఉదయం 9 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. టి సిలకు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు.ఓటర్లు టి సిలను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండలంలో ఆరు సాగునీటి సంఘాలలో 44 టిసి లకు 43 టి సి లు ఏకగ్రీవం అయ్యాయి. అన్నారెడ్డిపాలెం సాగునీటి సంఘం లో ఒక టి సి కి ఎలెక్షన్ నిర్వహించారు. .ఆరు సాగునీటి సంఘాలకు అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి-కావలి
కావలి రూరల్ మండలంలోని సిరిపురం, నారాయణపురం చెరువుల సాగు నీటి సంఘాలకు సిరిపురం మండల పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. నారాయణపురం చెరువుకు 6 ప్రాదేశిక నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికలో టీ. సి.- 1 కి కమతం గోవర్ధనరావు, 2 వ టీ. సి. కి కమతం వెంకయ్య, 3 వ టీ. సి. కి.మానం శేఖర్, 4 వ టీ. సి. కి మానం శ్రీనివాసులు, 5 వ టీ. సి. కి గంటా సులోచనమ్మ, 6 వ టీ. సి. కి నాయుడు వెంకట రమేష్ బాబులు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కమతం గోవర్ధన రావు, ఉపాధ్యక్షులుగా గంటా సులోచనమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, జిల్లా సహాయ గిరిజన సంక్షేమాధికారి కే. అంకయ్య తెలిపారు. అదే విధంగా సిరిపురం చెరువుకి ఉన్న 6 ప్రాదేశికాలకి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. అందులో 1 ప్రాదేశికానికి పేపర్ల అజయ్ కుమార్, 2 వ టీ. సి. కి పేపర్ల విజయ్ కుమార్, 3 వ టీ. సి. కి శాఖమూరి మాలకొండయ్య, 4 వ టీ. సి. కి కొమరారమణయ్య, 5 వ టీ. సి. కి వల్లూరు దయాకర్ రావు, 6 వ ప్రాదేశికానికి కొత్తపల్లి పెంచల ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కొత్తపల్లి పెంచల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పేపర్ల అజయ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి షేక్, మహమ్మద్ లతీఫ్ తెలియజేశారు.

పన్నుల పేరుతో ప్రజలపై భారాలు

వీక్షణం

ప్రజాశక్తి -నెల్లూరు
ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టపడితే గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన భారాన్ని తగ్గిస్తామని, విద్యుత్ చార్జీలను పెంపే ప్రసక్తే లేదని టిడిపి నాయకులు ఆర్భాటంగా హామీలు చేశారు. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించి ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు భారం మోపేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా టు అప్ చార్జీల పేరుతో 18 వేల కోట్ల రూపాయలు వసూళ్లకు చర్యలు తీసుకుంది. అంతటితో ఆగకుండా ఆదానితో కుమ్మక్కై స్మార్ట్ మీటర్లను బిగించేందుకు వడివడిగా అడుగులు వేస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సన్నాహాలు ప్రారంభించగా వాటిని వ్యతిరేకించింది. ప్రస్తుత ప్రభుత్వ చర్యలను వామపక్ష పార్టీలు వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి .అందులో భాగంగా నగరంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ల ఎదుట డిసెంబర్ మాసంలో వినియోగదారులకు అందజేసిన విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేసింది. సాగునీటి ఎన్నికల్లో 18 టీసీలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రూరల్ నియోజకవర్గంలో 19 స్థానాలు ఉండగా 18 స్థానాలకు టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికై అధికార పక్ష ఆధిక్యతను చాటుకున్నారు. ప్రతిపక్ష పార్టీ వైసీపీ ఆధ్వర్యంలో నగరంలో అన్నదాతకు అండగా వైసిపి అన్న పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిం చేందుకు సిద్ధమైంది. మొదటిరోజు విఆర్సి సెంటర్ నుంచి కస్తూర్బా కలెక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించి కస్తూరిబా కళాక్షేత్రంలో విద్యా సదస్సు, ఉద్యమ సదస్సు నిర్వహించేందుకు నాయకులు సిద్ధమయ్యారు. కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో అపరిశుభ్రతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సరే అలాగే ప్రంగణంలో మీరు ప్రయోగంగా పడి ఉన్న ప్రయాణికుల బగ్గీ వాహనాన్ని మరమ్మతు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నగరంలోని ప్రధాన రహదారుల్లో వాహన ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న పశువులను తొలగించాలని, స్పందించని యజమానులపై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా రాత్రి వేళలో కార్పొరేషన్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్ల మీద ఉండే పశువులను గోశాలలకు తరలించి ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరిలో మూడు రోజులు పాటు జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసేందుకు ఆహ్వాన కమిటీ నిమగ్నమై ఉంది.

మాలల మహాగర్జనను జయప్రదం చేయండి

పజాశక్తి-కావలి: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పిలుపు నిచ్చిన హలోమాల.. చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాల ఉద్యోగుల సంఘం, మాల మహానాడు జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ లో మాల మహానాడు, మాల ఉద్యోగ సంఘం నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి,మాలల మహా గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాల మహానాడు కావలి డివిజన్ అధ్యక్షులు ఎల్లంటి వెంకటేశ్వర్లు , సెక్రటరీ మేడికొండ సుకుమార్ ,మాల ఉద్యోగుల సంఘ కావలి డివిజన్ అధ్యక్షులు పి జయప్రకాష్ , జాయింట్ సెక్రెటరీ ఎం ఆనంద రావులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీయడం సరైన పద్ధతి కాదన్నారు. గత 40 సంవత్సరాల క్రితం ఎస్సీ జనాభా 16శంాతం ఉన్న ప్పుడు ఎస్సీ లకు 15శాతం రిజర్వేషన్ కల్పించారని ఇప్పుడు జనాభా మూడంతులు పెరిగినా అదే రిజర్వేషన్ కొనసాగిస్తున్నారని తెలి పారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని అలా చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను ,మాదిగలను వేరు చేయడం ఏ బి సి డి వర్గీకరణ చేయడం కరెక్ట్ కాదని, కలిసి ఉంటేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 15 ఆదివారం గుంటూరు నగరం నల్లపాడు రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, సీతారామ టౌన్ షిప్ ఎదురుగా సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే మాలల మహాగర్జన కార్యక్రమంలో కార్యక్రమంలో లక్షలాది మంది మాలలు పాల్గొంటారని తెలిపారు.ఆదివారం ఉదయం 10 గంటలకు అక్కడికి చేరుకోవాలని పిలుపు నిచ్చారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కావలి
ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలోశనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ నూతన కమిటీను ఏర్పాటు చేస్తున్నామని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు,ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా అధికారం లోకి వచ్చినటువంటి కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఆరు నెలలు పూర్తవుతున్న విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు గాని విద్యారంగంలో ఉన్న సమస్యలపై గాని ఎటువంటి స్పందన చూపక పోవడం సిగ్గుచేటన్నారు. డిగ్రీ విద్యార్థులకు 3480 కోట్ల రూపాయలు విద్యా వసతి దీవెన బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు.దీంతో డిగ్రీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంక్షేమ హాస్టల్లో ఉంటు చదువుకుంటున్న విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రన్నారు ప్రధానంగా ఏవైతేసంక్షేమ హాస్టల్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ ఛార్జీలు ఎప్పటికీ రాకపోగా, హాస్టల్ వార్డెన్ లో అప్పులు చేసి మరి విద్యార్థులకు భోజనం పెట్టేటువంటి పరిస్థితికి ఈరోజు సంక్షేమ హాస్టల్లో వచ్చాయన్నారు.విద్యార్థుల హక్కులు కాపాడుకునేందుకు నిరంతరం పనిచేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా 44వ మహాసభలు డిసెంబర్ 20, 21వతేదీలలో నిర్వహించుకుం టున్నామన్నారు. 20వ తేదీ నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో భారీ బహిరంగ సభ, ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. 21వ తేదీ విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు, విధయవేతలతో ఎస్ఎఫ్ఐ 44వ జిల్లామహాసభలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ మహాసభలను జయ ప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా మవీన్, అభిలాష్, ఉపాధ్యక్షులు గా సాయి, సహాయ కార్యదర్శిగా వర్షిత్, కమిటీ సభ్యులుగా సంతోష్, అరుణ్ కుమార్, ఆకాశ్, తదితరులను ఎన్నుకున్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలో డాక్టర్ ప్రమీల మాదమాల పర్యవేక్షణలో మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి నిర్వహణలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు మూడు నెలలకు సరిపడా మందులను అందజేశారు. ఈ వైద్యశిబిరానికి మందులను ఆలంబన ఫౌండేషన్ ఇండియా వారు అందచేశారు. వైద్యశిబిరంలో 138 మందికి వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో చెర్లోయడవల్లి సచివాలయం ఆరోగ్య సిబ్బంది, ఏఎనఎం షంషాద్ బేగం, మాధురి, మమత, ఆశావర్కర్ కాంతమ్మ, బీయస్ఆర్ వైద్యశాల పెంచలయ్య, సహాయ సహకారాలు అందించారు.

మూడు చోట్ల ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండల వ్యాప్తంగా 16చెరువులు ఉండగా 96మంది టీసి మెంబర్లకు గాను 83మంది ఎన్నికయ్యారు.13మంది టీసి మెంబర్ల నామినేషన్ ల లోపాలు ఉండడంతో అధికారులు తిరస్కరించారు.పోలిరెడ్డి పల్లిటీసి మెంబర్ నామినేషన్ సరిగా పూరించక పోవడంతో తిరస్కరించారు.పెద్దమాచ నూరు,,పెగళ్లపాడు నాగినేనిగుంట చెరువులసాగునీటి సంఘాల ఎన్నికవాయిదా పడింది.

CHANGE OF NAME

I, KUNCHALA JEEVARATNAM (Old Name) son of KUNCHALA MADHU SUDHAN RAO residing at Bethanipeta, Bogolu Village, Bogolu Mandal, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

KUNCHALA JEEVA RATHNAM
(New Name)
hereafter call all purpose in future.